


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక




# వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మంగళపల్లి శ్రీనివాస్!

## కారులో మారుతున్న రాజకీయ సమీకరణాలు

- గులాబీ ఆఫీస్ నుండి పిలుపు వచ్చినట్లు సమాచారం
- అందరికి ఆమోదయోగ్యుడు..
- తెలంగాణ ఉద్యమ కారుడు..
- మాజీ మంత్రి ఎర్రబెల్లికి అత్యంత సన్నిహితుడు
- ప్రస్తుతం తొర్రూరు జెడ్పిటిసిగా మంగళపల్లి..
- విద్యావంతుడు.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి





నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి, తొర్రూర్-మార్చి28 :

బీఆర్ఎస్ పార్టీలో రోజు రోజుకు అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకుకు టికెట్ ఇస్తున్నట్లు బీఆర్ఎస్ల ప్రకటించింది. అయితే ఆమె ఎంపీ టికెట్ను తిరస్కరిస్తూ చేసినట్లు గురువారం సాయంత్రం లేఖ విడుదల చేసింది. దీంతో గులాబి తమ్ముళ్లు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. దీంతో అధిష్టానం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుకు అత్యంత సన్నిహితుడైన మంగళపల్లి శ్రీనివాస్కు గులాబి ఆఫీస్ నుండి ఫోన్ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే అన్ని విధాలుగ ఆమోదయోగ్యుడైన మంగళపల్లి శ్రీనివాస్కు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వడం సముచితమని పలువురు భావిస్తున్నారు. మిగతా 2లో..

# శ్రీరాం సాగర్ నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



కొడకండ్ల (నేటి ఫోకస్న్యూస్)-మార్చి 28:

మండల కేంద్రంలోని హక్యతండ వద్ద ఉన్న కెనాల్ నీటి ప్రవాహాన్ని గురువారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పరిశీలించారు. అనంతరం వారు ఎస్సారెస్పీ రెండవ దశ కెనాల్ ద్వారా ప్రవహిస్తున్న గోదావరి జలాలను వినియోగిం చుకుంటున్న తీరుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయ్యన్న వాగు రిజర్వాయర్ ద్వారా 67,69, 70,71 డిబిఎంల ద్వారా ప్రవహిస్తున్న గోదావరి జలాలను ఆయా ప్రాంతాల రైతులు పండించే పంటలకు వినియోగించుకుంటూ మిగతా 2లో..















# బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా మంగళపల్లి శ్రీనివాస్!

(మొదటిపేజీ తరువాయి..)

వరంగల్ పార్లమెంట్‌లో అత్యధికులు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. బీజేపీ నుండి కూడ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అరూరి రమేష్‌ను బరిలోదించుతున్న నేపథ్యంలో తెలంగాణ ఉద్యమంలో క్రియ శీర్షిక పాత్ర పోషించిన మంగళపల్లి శ్రీనివాస్ లాంటి ఉద్యమకారునికి బీఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ఇవ్వడం వల్ల గెలిచే అవకాశాలు మెండుగా ఉంటాయని అధిష్టానం భావిస్తున్నట్లు సమా చారం. అయితే వరంగల్ పార్లమెంట్ టికెట్ తనకు ఇవ్వాలని గతంలో మంగళపల్లి శ్రీనివాస్ మాజీ సీఎం కేసీఆర్‌ను, మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రా వులను కలిసి వరంగల్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని వారిని కోరారు .తెలంగాణ ఉద్యమకారులను కాదని కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వడం ఏమిటని ఇక్కడి ఉద్యమకారులు గత కొద్ది రోజుల నుండి ఆందోళన చేపట్టిన విషయం విధితమే. అయితే మంగళపల్లి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం టీఆర్ఎస్(ప్రస్తుతం బిఆర్ఎస్) పార్టీలో చేరి అంచె లంచలుగా ఎదిగాదు మంగళపల్లి శ్రీనివాస్.ఆపార్టీ తరపున 2019లో తొర్రూరు నుంచి జడ్పీటీసీగా ఎన్నుకోబడి మహబూబాబాద్ జిల్లా పరిషత్తులో ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్నాడు.జిల్లా అభివృద్ధితో పాటు తొర్రూరు డివిజన్‌కు రావలసిన నిధుల విషయంలో పార్టీ పెద్దలతో పాటు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నిధులు విడుదల చేయించి తొర్రూరు డిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నాడు. అనతికాలంలోనే టీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తలలో నాలుకలా...ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, పార్టీ పెద్దల ఆదేశాల మేరకు తొర్రూరు, ఇతర ప్రాంతా లలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నా డు మంగళపల్లి శ్రీనివాస్. నిన్నగాక మొన్న వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ నాటకీయంగా బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీ గూటికి చేరుకున్నాడు. ఆయన చేరిందే తడవుగా బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించింది. మరోపక్కా బీఆర్ఎస్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్ ఎలాంటి సంకేతాలు ఇవ్వకుం డానే కాంగ్రెస్ కండువ కప్పుకు న్నాడు. ఈ నేపథ్యంలో తెలంగా ణ రాష్ట్ర రాజకీయాలు రోజు రోజుకు రసవత్తరంగా మారుతు న్నాయి. ఎప్పుడు ఎవరు ఏ పార్టీ నుండి ఏ పార్టీలోకి జంపు అవుతారో చెప్పలేం. కాగా.. ఈ నేపథ్యంలో మంగళపల్లి శ్రీనివాస్‌ను నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి పలకరించగా.. తాను బీఆర్ఎస్‌లో మొదటి నుండి పనిచేస్తున్నానని, అధిష్టానం నుండి తనకు ఫోన్ కాల్ వచ్చిందని, తప్పక తనకు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.











# శ్రీరాంసాగర్ నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

ఆనందోత్సవాల్లో స్థానిక రైతాంగం ఉందని అన్నారు. ఆయా నీటితో ఒక లక్ష 69 వేల ఎకరాల పంటలకు గోదావరి జలాలు అందుతున్నాయని తెలిపారు. మండల పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి ఒకరు పంటలు ఎండిపోతున్నాయని తమ కార్యకర్తలను సన్నద్ధం చేస్తూ రాద్ధాంతం చేస్తూ మాట్లాడడం తగదని ఎమ్మెల్యే హితవు పలికారు.గోదావరి జలాలను వినియోగించుకుంటున్న రైతులు సంతోషంగా ఉన్నారని వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కొడకండ్ల, మండల కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకలతో పాటు,పాలకుర్తి మండల కేంద్రంలోని మంగళ్య, బృందావన్ గార్డెన్ లలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పాలకుర్తి, కొడకండ్ల మండలాల ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు ఉన్నారు.

# సాగర్ నీటి నిలువలు తెలియకుండా మాట్లాడుతున్నారు

**సాక్షాత్ కేసీఆర్ ప్రకటించిన నష్టపరిహారానికి దిక్కులేదు**
**మీరు రైతుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది**
**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు**



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 28: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పంటలు ఎండిపోయి రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుంటే ఐదేళ్లుగా జిల్లా పరిషత్ చైర్మన్ పదవిలో ఉండి ఏనాడు మండల కేంద్రంలో పంట నష్టపోయిన రైతులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పరిశీలన చేయలేదని కానీ నేడు ఆయన ఎండిపోతున్న పంటలు పరిశీలించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు.గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పై తీవ్రంగా మండిపడ్డారు.సాక్షాత్తు ఒకప్పటి మాజీ సీఎం ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ బోనకల్ మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించి వెళ్లి ఎకరాకు 10000 నష్టపరిహారం అందిస్తానని రైతులను బీఆర్ఎస్ మోసం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.మీరు అన్నట్లుగా మండలంలో మొక్క జొన్న నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలు అందించినట్లు మీరు నిరూపిస్తామంటే బహిరంగంగా దాన్ని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాలు విసిరారు.వర్షాలు లేక సాగర్ నీటి సామర్థ్యం తగ్గిపోయిన విషయం రాష్ట్రవ్యాప్తంగా తెలిసిందే,కానీ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పనితీరు చూసి వారికి పుట్టగతులు ఉండవని తెలిసే అనవసర మాటలు మాట్లాడుతున్నారన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు మినుము,పెసర లాంటి పంటలు వేసుకోవాలని సూచించిన కొంతమంది రైతులు వారికి ఉన్న బావులు బోర్లతో మొక్కజొన్నను సాగు చేసుకున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు చేస్తామన్నట్లుగానే,మొదటి 100 రోజుల్లోనే ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలు, మహిళలకు మహాలక్ష్మి ద్వారా ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలెండర్,ఇందిరమ్మఇండ్లు,రైతు భరోసా లాంటి వాటిని ఇప్పటికే ప్రజలకు అందజేశామని అన్నారు. ఎర్రుపాలెం,మధిర మండలాలకు సాగర్ నీటి కొరత లేకుండా మల్లు భట్టి విక్రమార్క కృషితోనే రెండవ జోన్ లోకి ఆ రెండు మండలాలను తీసుకురావడం జరిగింది అన్నారు.అందుకు గాను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 800 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన విషయం గుర్తు చేశారు.అప్పుడు ఇప్పుడు రైతును రాజు చేసేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేనని కీర్తించారు. మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మండలం ప్రగతి బాటలో నడిపేందుకు పక్క ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.పార్లమెంట్ ఎలక్షన్ అనంతరం రాష్ట్రంలో బీఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోతుందని అన్నారు. ఆల్రెడీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ను ప్రజలు తరిమికొట్టారని పేరు మార్చుకొన్న బీఆర్ఎస్ కు కూడా అదే గతి పడుతుందని అన్నారు.ఎలక్షన్ కోడ్ అనంతరం ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

***జిల్లా లో పోలింగ్ 99.69 శాతం,***

***జిల్లా లో 319 ఓట్లకు గాను 318 ఓట్లు పోలయ్యాయి,***

***జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్,***



జయశంకర్ నాగర్ కర్నూల్ ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ మార్చ్ 28 : గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి నియోజకవర్గాల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 4 గంటల వరకు అర్హులైన ప్రజా ప్రతినిధి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పోలింగ్ సమయం ముగిసే సమయానికి 319 ఓట్లకు గాను 318 ఓట్లు పోలయ్యాయి,99.69% పోలింగ్ శాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. కొల్లాపూర్ 6 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 67 మంది ఓట్ల గాను 67 ఓట్లు 100% పోలయ్యాయి.నాగర్ కర్నూల్ 7 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 101 ఓట్ల గాను100 ఓట్లు 99.99% పోలయ్యాయి.అచ్చంపేట 8 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 79 ఓటర్లకు గాను ఓట్లు 79తో 100% పోలయ్యాయి.కల్వకుర్తి 9 నెంబర్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన 72 ఓటర్లకు గాను72 ఓట్లు 100% పోలయ్యాయి.పోలింగ్ కేంద్రాల నుండి నేరుగా మహబూబ్ నగర్ రిసీవింగ్ కేంద్రానికి బ్యాలెట్ బాక్స్ లను పటిష్ట భద్రత మధ్య తరలించనున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 2వ తేదీన మహబూబ్ నగర్ లో కౌంటింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ కలెక్టరేట్ నుండి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పోలింగ్ సరళిని 4 పోలింగ్ కేంద్రాల అధికారులతో ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి సీతారామారావు నాగర్ కర్నూల్ జడ్పీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేలా కృషి చేసిన అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అభినందనలు తెలిపారు.



# ఘనంగా కాశి శివలింగేశ్వర స్వామి 35వ వార్షికోత్సవ వేడుకలు



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్: కాశి శివలింగేశ్వర స్వామి 35వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గణేష్, బిఆర్ఎస్ నేత మాజీ చైర్మన్ గజ్జల నాగేష్ లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గంలో రెండో వార్డు శివనగర్ లోని, కాశి శివలింగేశ్వర స్వామి 35వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివాలయం గుడి కమిటీ అధ్యక్షులు గడప రమేష్, ఉపాధ్యక్షులు జనార్ధన్, ఐలయ్య, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాలతో నర్సిరెడ్డి మృతదేహం స్వగ్రామంకు చేర్చిన ఆర్యే ఫౌండేషన్



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 28: మధిర మండలం నిదానపురం గ్రామంలో మిర్చి తోటలో ప్రమాదవశాత్తు రోటవేటర్ కిందపడి మృతి చెందిన రైతు నర్సిరెడ్డి మృతదేహాన్ని సంఘటనా స్థలం నుంచి మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం స్వగ్రామం నిదానపురం కు తరలించిన పోలీసులు మరియు ఆర్యే ఫౌండేషన్ రెస్క్యూ టీం బాధ్యులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్

# ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ



పెద్దవంగర(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 28: మండల కేంద్రంలో జలగం వంశీకులు అందరూ కలిసి ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మకు బోనాలు అర్పించి, వారి మొక్కుబడుల ప్రకారము ఎల్లమ్మ తల్లికి మేకలు,గొర్రెలు బలి అర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు ,మా పూర్వీకుల నుండి మేము ఆచరిస్తున్నటువంటి పండుగ మాకు ఎంతో సంతోషకరమని ఈ పండుగ సందర్భంగా మా బంధువులను, స్నేహితులను, మిత్రులందరిని పిలుచుకొని భోజనాలు చేసి పండగ వాతావరణం లో సంతోషిస్తామని జలగం వారు తెలియజేశారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మా పెద్ద వంగరలో ఉన్న జలగం వంశస్తులందరము కలిసి ఈ పండుగను జరుపుకోవడం మాకెంతో ఆశీర్వాదకరమని కొనియాడారు.

# కంటోన్మెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయం

**సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీ గణేష్**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా, నియోజకవర్గ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తన లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గణేష్ తెలిపారు. గురువారం నాడు వేస్ట్ మారేడ్ పల్లిలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ.... సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరిపై సాయిబాబా ఆశీస్సులు ఉండాలని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సాయిబాబాను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.



నేటి ఫోకస్ న్యూస్
శుక్రవారం 29, మార్చి 2024

# ప్రమాద బాధితులకు పరామర్శ





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** శ్రీరంగాపూర్ మండలం నాగసాని పల్లి గ్రామానికి చెందిన ఓ పెళ్లి బృందం ట్రాక్టర్ లో వెళ్తూ బోల్తాపడడంతో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డి లు వేర్వేరుగా వెళ్లి బాధితులను పరామర్శించారు. నాగసానిపల్లికి చెందిన ఆంజనేయులు, చెన్నమ్మ సాయమ్మ సాయి తేజ చిన్న బీసన్న చెన్నమ్మ చిట్టెమ్మ శంకరమ్మ లు తీవ్ర గాయాల పాలై వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న సదరు నాయకులు హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన లింగాల వెంకటనారాయణ గౌడ్



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 28:** మండల కేంద్రం లోని గుర్తూరు గ్రామానికి చెందిన లింగాల వెంకట్ నారాయణ గౌడ్ 1985 నుండి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. మాజీమంత్రి స్వర్గీయ నెమరుగొముల యతిరాజ రావు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరి ఏడుసార్లు ఎమ్మెల్యేగా యతిరాజా రావు గెలుపొందడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా,ప్రచార కార్యదర్శిగా మండల అధ్యక్షునిగా వ్యవహరించారు. తదనంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో బిఆర్ఎస్ పార్టీలో చేరి ముఖ్య అనుచరుడుగా కొనసాగుతూ బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ గా పార్టీ రాష్ట్రస్థాయి పదవుల్లో కొనసాగారు. 1995 నుంచి 2002 వరకు గుర్తూరు గ్రామ ఎంపీటీసీగా పనిచేశారు. ప్రస్తుతం పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ గా కొనసాగుతూ మారుతున్న పరిస్థితుల దృష్ట్యా గురువారం ఆయన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు రాసిన లేఖను పార్టీ అధినేత మాజీ సీఎం కేసిఆర్ పంపినట్లు తెలిపారు. ఏ పార్టీలో చేరనున్నది త్వరలో తెలియజేస్తానని ఆయన తెలిపారు.

# కాలనీల సమస్యలపై విస్తృతంగా పర్యటన

## కాలనీల సమస్యలపై పరిష్కార మార్గాన్ని చూపుతామన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, చర్లపల్లి:** చర్లపల్లి డివిజన్లో వివిధ కాలనీ సమస్యలపై చక్రిపురం, టీచర్స్ కాలనీ, సీతారాం కాలనీ, మారుతి కాలనీ, గాంధీనగర్, సోనియా గాంధీ నగర్ కాలనీ లో విస్తృత పర్యటన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మరియు కాలనీవాసులను స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు కాలనీ వాసులు కొన్నిచోట్ల. డ్రైనేజీ సమస్య ప్రధానంగా మంచినీటి పైపులను సమస్యలను గుర్తించి అలాగే సిసి రోడ్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపుతానని ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తామని సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ సమస్యను తప్పక నెరవేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు దప్పు గిరిబాబు, చక్రిపురం కాలనీ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి, టీచర్ కాలనీ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, సీతారాం కాలనీ ప్రెసిడెంట్ అశోక్ ముదిరాజ్, గాంధీనగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం, మారుతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు



# న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా మోహన్ యాదవ్ ఘన విజయం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి న్యాయ వాదుల సంఘం అధ్యక్షునిగా సి. మోహన్ కుమార్ యాదవ్ గెలుపొందారని ఎన్నికల అధికారులు ఉత్తరయ్య, రఘు, ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్ష పోటీకి మోహన్ యాదవ్ తో పాటు డి. కిరణ్ కుమార్ పోటీ చేశారు. కాగా వనపర్తి బార్ అసోసియేషన్ లో 160 మంది సభ్యులు సభ్యత్వం పొంది ఉండగా గురువారం జరిగిన ఎన్నికల్లో 141 ఓట్లు పోలయ్యాయి. ఇందులో మోహన్ యాదవ్ కు 79 ఓట్లు రాగా కిరణ్ కుమార్ కు 62 ఓట్లు వచ్చి 17 ఓట్ల తేడాతో మోహన్ యాదవ్ ఘన విజయం సాధించారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా బాల నాగయ్య, మహిళా ప్రతినిధిగా శ్రీదేవి ఎన్నికలలో విజయం సాధించారని వారు తెలిపారు . ఉపాధ్యక్ష పదవికి పోటీలో ఎవరు లేకపోవడంతో ఉపాధ్యక్షులుగా డేగల కృష్ణయ్య, జె. బ్రహ్మయ్య చారి సహాయ కార్యదర్శిగా పి. శంకర్ కోశాధికారిగా ఎం. ఆంజనేయులు క్రీడల అధికారిగా ఎన్ .రామ్ దూలి గ్రంథాలయ కార్యదర్శిగా ఎం. కృష్ణయ్య కార్యవర్గ సభ్యులుగా రాజి రియాజ్ అహ్మద్, ఎన్. త్రినాథ్, ఎన్. తిరుపతయ్య, వేదవ్యాస్ ఎన్నికయ్యారని తెలిపారు. నూతన న్యాయవాదుల సంఘం కార్యవర్గానికి ఏప్రిల్ 1న ప్రమాణ స్వీకారం ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు.

# గ్రామాలలో మంచినీటి సమస్యపై జాగ్రత్త చర్యలు చేపట్టాలి : ఎంపీడీవో సద్గుణ



పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్ : పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాలలో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సద్గుణ, ఎంపీఓ శ్రీరాంరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామపంచాయతీ సంబంధించిన నీటి బోర్లను మరియు చేతి పంపులను మరమ్మత్తులను చేసి గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సద్గుణ అన్నారు. మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని అన్నారు. లేదంటే రైతు బోర్లు లీజుకు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీరు వృధా కాకుండా లీకేజీ దగ్గర మరమతుల చేపట్టాలనీ అదేవిధంగా నరసరీలలో మొక్కలు ఎండకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి అన్నారు. కూలీలు ఎండాకాలం ఉండడంతో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ఉపాధి హామీ కూలీలు పని చేయాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు అన్నారు.. ఈ కార్యక్రమంలోని పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.